ప్రజాశక్తి

బుధవారం 18 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సాగు నీరందక

పట్టిపీడిస్తున్న కరువు

- రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

నీరందకపోవడంతో వ్యవసాయ పొలాలకు సాగునకు నోచుకోక రాష్ట్రాన్ని కరువు పట్టిపీడిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. మంగళవారం పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన డెల్టాలో రైతాంగానికి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం కల్పించాలన్నారు. సాగునీరు లేక సాగుకు నోచని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పరిశీలన బందం పరిశీలించి.. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. అరకొర సాగు చేసిన పంటలను సైతం ఈ-క్రాప్ నమోదు సక్రమంగా జరగలేదన్నారు. 20 శాతానికి మించి ఈ-క్రాప్ నమోదు కాలేదని చెప్పారు. పట్టిసీమ నీటి కాలువల నిర్వహణ లేనందున పట్టిసీమ నీరు రాకపోవడంతో డెల్టా ప్రాంతం సాగునీటికి దూరమైందన్నారు. దీనిపై పాలకులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా వంద రోజులు పని కల్పించాలన్నారు.

విచక్షణారహితంగా ఇసుక తవ్వకాలు

రాష్ట్రంలో విచక్షణారహితంగా చేస్తున్న ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ప్రాంతాల్లో నిబంధనలను ఉల్లంఘించి తవ్వేసిన ఇసుకను హైదరాబాద్, తమిళనాడు వంటి రాష్ట్రాలకు తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. చీరాల మండలంలో ▶ 2లో

అధికార పార్టీలో

భూ కుంభకోణ ప్రకంపనలు

- పోలీసుల తీరుపై బాలినేని అసంతృప్తి..
- నకిలీ బాగోతంలో పలువురు వైసిపి నేతలున్నట్లు ప్రచారం
- 130 డాక్యుమెంట్లపై విచారణ జరుపుతున్నట్లు ఎస్పీ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నగరంలో నకిలీ రిజిస్ట్రేషన్ల పత్రాలతో భూకుంభకోణాలకు పాల్పడుతున్న వ్యవహారం పాలకపక్షంలోనే ప్రకంపనలు రేపుతోంది. ఈ వ్యవహారం మొత్తం పాలకపక్ష నేతల చుట్టూ తిరుగుతోంది. భూకుంభకోణాలకు పాల్పడితే వైసిపి నేతలను కూడా వదిలిపెట్టవద్దంటూ మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ వారంలోనే ప్రకటించారు. కలెక్టర్, ఎస్పీలకు కూడా చెప్పారు. ఇప్పుడు ఈ కుంభకోణంలో అరెస్టులు మొదలయ్యాయి. ఒక కేసులో వచ్చిన సమాచారం ఆధారంగా అరెస్టుల పర్వం మొదలైంది. తీగ లాగితే డొంక కదిలిన చందంగా మారింది.

పోలీసులు సోమవారం నాడు ముగ్గురిని అరెస్టు చేశారు. అయితే ఈ కేసు విచారణపై బాలినేని అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. విచారణ సక్రమంగా లేదని.. అసలు దోషులను వదిలేశారని ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. గన్‌మెన్లను ప్రభుత్వానికి సరెండర్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఆయన ఈ నిర్ణయానికి కారణం నిజంగా భూకుంభకోణం లో విచారణ తీరేనా? లేక మరేమైనా రాజకీయ కారణాలున్నాయా? అనేదీ స్పష్టత లేదు. నకిలీ స్టాంపులతో భూదందాలకు పాల్పడుతున్న వారంతా పాలకపక్ష అండదండలతోనే వ్యవహారాలు సాగిస్తున్నారని ప్రతిపక్ష నేతలూ ఆరోపిస్తున్నారు. అయితే విచారణలో గానీ ఎవరి పాత్ర ఎంతనేదీ తేలనుంది. ఈ కుంభకోణంలో పాలకపక్షానికి చెందిన పలువురు ప్రముఖులు న్నట్లు ప్రచారం సాగుతోంది. బాలినేని నిజంగానే వీరిని రక్షిస్తారా? లేక చర్యలు తీసుకునేలా సహకరిస్తారా? అనేదీ చూడాలి. ఒంగోలులో చాలాకాలంగా భూదందాలు సాగుతున్నాయి. ఇవన్నీ పాలకపక్షంలోఉన్న పలువురు నేతల ప్రమేయంతోనే అనే విమర్శలున్నాయి. ఇందులో కార్పొరేటర్లుగా ఉన్న వారు కూడా భాగస్వాములయ్యారనే ఆరోపణలూ ఉన్నాయి. మంగమూరు రోడ్డు, రాజీవ్‌నగర్‌లో భూముల వ్యవహారంపై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. వీటికి గతంలో బాలినేని కూడా వివరణ ఇచ్చారు. తన పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. ఇప్పుడు నకిలీ స్టాంపుల కుంభకోణంపైనా అదే తీరున స్పందించారు. ఎంతటివారైనా చర్యలకు వెనుకాడవద్దని చెప్పారు. అయితే విచారణ ఆరంభంలోనే ఆయన తీరు పోలీసులకు సమస్యగా మారింది. ఈ కేసులో ముందుకుపోవాలా? వైసిపి నేతల పాత్ర ఉంటే వారిని దోషులుగా నిలబెట్టాలా? లేదా? అనే అంశంపై సందిగ్ధం నెలకొంది. నగరానికి చెందిన పలువురు కీలక నేతల హస్తం ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ భూబాగోతాలపై ▶ 2లో

పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

ఎత్తిపోతల పథకాలు పూర్తిచేయాలి

రైతు సమన్వయ కమిటీ పాదయాత్ర ప్రారంభం

4లో

షేర్‌చాట్ యాప్ ద్వారా

అశ్లీల ఫొటోలతో బ్లాక్‌మెయిల్

- బెదిరించి.. డబ్బులు వసూలు చేస్తున్న నిందితుడు
- టెక్నాలజీ సాయంతో ముద్దాయిని పట్టుకున్న శింగరాయకొండ పోలీసులు

సిఐ రంగనాథ్, ఎస్ఐ శ్రీరామ్

ప్రజాశక్తి-శింగరాయకొండ

షేర్ చాట్ యాప్ ద్వారా అమ్మాయిలతో పరిచయాలు ఏర్పరుచుకొని, వారి అశ్లీల ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా మాధ్యమాలలో పంపుతానని వేధించి డబ్బులు గుంజుతున్న వ్యక్తిని శింగరాయకొండ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం శింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ రంగనాథ్, ఎస్ఐ శ్రీరామ్ వివరాలు వెల్లడించారు. కృష్ణా జిల్లా, గుడ్లవల్లూరు మండలం, వేమవరానికి చెందిన లంకా రాజేష్ డిగ్రీ వరకు చదువుకొని, చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలకు మెసేజ్‌లు చేస్తూ, వాళ్లతో పరిచయాలు పెంచుకొని, వాళ్ళను కలిసినప్పుడు బలవంతంగా ఫోటోలు దిగి, అవి చూపిస్తూ బెదిరించేవాడు. చిన్న చిన్న మొత్తాలలో డబ్బులు అడిగి తీసుకొని, వాటిని తన జల్సాలకు వాడుకోవడం చేస్తుంటాడు. ఈ క్రమంలో షేర్ చాట్ అనే సోషల్ మీడియా యాప్ ద్వారా రాజేష్ ఓ యువతిని పరిచయం చేసుకొని.. ఆమెతో చనువుగా ఉంటూ.. అప్పుడప్పుడూ ఆమెను కలిసేవాడు. ఆ సమయంలో ఆమెతో కొన్ని ఫోటోలు దిగి.. అవి చూపించి, వాళ్ళ ఇంట్లో వాళ్ళకు, బంధువులకు పంపుతానని బెదిరిస్తూ, ఆమె దగ్గర డబ్బులు గుంజటం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల ఐదున మధ్యాహ్నం సమయంలో రాజేష్ శింగరాయకొండ గ్రామంలోని యువతి ఇంటికి వచ్చి, ఆమె గొంతు మీద కత్తి పెట్టి.. చంపుతానని బెదిరించాడు. ఆమె వద్ద నుండి రూ.20 వేలు బలవంతంగా డబ్బులు లాక్కొని వెళ్లాడు. తర్వాత కూడా రాజేష్ పదే పదే యువతికి ఫోన్ చేస్తూ, డబ్బులు అడుగుతున్నాడు. లేకపోతే ఫొటోలు వాళ్ల ఇంట్లో వాళ్లకు, బంధువులకు సోషల్ మీడియా ద్వారా పంపుతానని బెదిరించాడు. ఈ నెల 11న కొన్ని ఫొటోలు యువతి ఇంట్లో వాళ్లకి పంపగా.. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శింగరాయకొండ ఎస్ఐ శ్రీరామ్ కేసు నమోదు చేశారు. ఎస్పీ మలికగర్గ్, ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో శింగరాయకొండ ఇన్స్పెక్టర్ డి.రంగనాథ్ ద్వారా ప్రత్యేక బందాన్ని ఏర్పాటుచేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ▶ 2లో

ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది..

- చంద్రబాబునాయుడు అరెస్టు దుర్మార్గం
- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు
- ఒంగోలులో శాంతియుత ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయటం అక్రమమని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకోవాలని చూసినా, పోలీస్ వలయాన్ని ఛేదించుకొని టిడిపి నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. స్థానిక మినీ

ఒంగోలులో టిడిపి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ..

స్టేడియం వద్ద ప్రారంభమైన శాంతియుత ర్యాలీ రాంనగర్, రాజధాని సెంటర్, నెల్లూరు బస్టాండ్, చర్చి సెంటర్, మిరియాలపాలెం సెంటర్, మస్తాన్ దర్గా మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు సాగింది. శాంతియుత ర్యాలీలో టిడిపి నాయకులు నల్లని షర్టులు, మహిళలు నల్లని చీరలు, బెలూన్లు, 'బాబుతో నేను' ప్లకార్డులు ధరించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా చంద్రబాబునాయుడుని ఏమీ చేయలేరన్నారు. రాజమహేంద్రవరం కేంద్ర ▶ 2లో

అధికార పార్టీలో భూ కుంభకోణ ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయితీలు నిర్వహిస్తున్నారు. రాజీలు చేస్తున్నారు. నిజమైన హక్కుదారులను బెదిరిస్తున్నారు. అందుకే పోలీసులను ఆశ్రయిస్తున్నారన్నది వాస్తవం. అయితే ఈ కేసులో పోలీసులు ఎంత మేరకు నిజమైన దోషులను పట్టుకుంటారనేదీ చూడాలి. ప్రస్తుతం 130 డాక్యుమెంట్లను గుర్తించారు. వీటిపై విచారణ జరుపుతున్నారు. నకిలీ స్టాంపుల కుంభకోణాన్ని విచారించేందుకు ప్రత్యేక సిట్‌ను ఏర్పాటు చేశారు. పోలీసుశాఖ కూడా ప్రతిష్టాత్మకంగానే తీసుకుంది. ఈ కేసులో ఉన్నవాళ్లంతా పాలకపక్షంతో ముడిపడి ఉన్నారని సమాచారం. రాజకీయ ఒత్తిళ్లను తట్టుకొని కేసును సజావుగా విచారిస్తారా? లేదా? అనేదీ చూడాలి. ఇక వైసిపి నేతల్లోనూ ఈ వ్యవహారం చర్చగా మారింది. తెలుగుదేశం నేతల ఆరోపణలకు కౌంటర్‌గా ప్రెస్‌మీట్లు పెట్టి ఎదురుదాడి చేస్తున్నారు. అది రాజకీయంగా కావచ్చు, నకిలీస్టాంపులు తయారు చేసి జనాన్ని ఇబ్బందిపెట్టే వారిపై చర్యలు తీసుకోవాలా? లేదా? అనేది ఇప్పుడు వైసిపి నేతలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. వీటికి బాధ్యులు ఎవరు? ఎవరి సహకారం.. అండదండలున్నాయనేదీ తేల్చాల్సిన సందర్భం కూడా. మంగళవారం నాడు కూడా ఎస్పీ మలికగర్గ్ మీడియా సమావేశంలో ఈ కుంభకోణం గురించి సుధీర్ఘంగా వివరాలు వెల్లడించారు. ఒక కేసు రిజిస్టర్ చేసి విచారణ చేయగా అనేక ఖాళీ పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 8 కేసులు నమోద య్యాయన్నారు. దీనిపై ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 20 మంది పేర్లు వచ్చాయని, విచారణ జరుపుతున్నామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ కుంభకోణంలో ఎవరున్నా వదిలిపెట్టవద్దని, తనకు, కలెక్టర్‌కు స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. ఈ కేసు చాలా క్లిష్టమైనదని, లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. విచారణలో ఎంతటివారున్నా చర్యలు తప్పవన్నారు. రాజకీయాలకు సంబందం లేని వ్యవహారమన్నారు. ఎవరూ కూడా ఈ కేసులో ఆటంకాలు కలిగించవద్దని చెప్పారు. 8 బృందాలు ఏర్పాటు చేసి అన్ని రకాల డాక్యుమెంట్లను పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే అన్ని వ్యవహారాలూ బయటకు వస్తాయన్నారు. ఎస్పీ ప్రకటనతో వైసిపి నేతల్లో అలజడి మొదలైంది. విచారణలో ఎంత మంది ఇరుక్కుంటారో చూడాలి. ఎంత మంది ఒత్తిళ్లతో తప్పించుకుంటారనేదీ తేలనుంది. ఏదేమైనా పాలకపక్షంలో ఇప్పుడు నకిలీస్టాంపుల కుంభకోణం అలజడి రేపుతోంది. జనంలోనూ ఈ వ్యవహారం చర్చగా మారింది. ఖాళీస్థలాలున్న యజమానుల్లోనూ కంటి మీద కునుకు లేకుండా పోయింది,.

ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది..

(మొదటిపేజీ తరువాయి)

కారాగారంలో చంద్రబాబు నాయుడుకి సరైన వసతులు కల్పించటం లేదన్నారు. డీహైడ్రేషన్, చర్మ సంబంధిత వ్యాధి వచ్చినా పట్టించుకోవటం లేదని తెలిపారు. చంద్రబాబునాయుడుకి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. బెయిల్ పిటీషన్ వేస్తే ప్రభుత్వం అన్ని రకాలుగా అడ్డుకుంటుందని, వైసిపి నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారన్నారు. ఎప్పటికైనా చివరకు న్యాయమే గెలుస్తుందని, చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపు తథ్యమని, అప్పుడు అసలుకు వడ్డీ కలిపి ఇస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, టివి శ్రీరామమూర్తి, రాచగొర్ల వెంకట్రావు, మేడికొండ మోహనరావు, కామేపల్లి శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ముత్తన శ్రీనివాసులు, బండారు మదన్, పసుమర్తి హగ్గయ్యరాజ్, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, చుండి శ్యామ్, వి.శేషం రాజు, పాలపర్తి లక్ష్మినారాయణ, పెద్దిశెట్టి చంద్ర, కార్పొరేటర్లు దాచూరి రమణయ్య, అంబూరి శ్రీను, వర్డ్సవర్త్, వేమూరి భవానీ, టి.రవితేజ, దామచర్ల సతీమణి దామచర్ల నాగసత్యలత పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-టంగుటూరు

పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, దానికి ప్రత్యక్ష ఉదాహరణ జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎంపిడిఒ పి. రత్నజ్యోతి, సచివాలయం- 3 కన్వీనర్ సోమేపల్లి మురళీకష్ణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సచివాలయం- 3 పరిధిలోని ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు ధారపోస్తూ మరింత నిరుపేదలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నవరత్నాలలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆర్థికాభివద్ధి కోసం ఎంతగానో తోడ్పడుతోందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలకు అన్ని రకాల పరీక్షలను ఉచితంగానే చేసి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 369 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన 10 మందిని గుర్తించి రిమ్స్, ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ జె. శ్రీనాథ్, పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ఎస్.ప్రసాద్ బాబు, డాక్టర్ ఎన్.రెహానా, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ, స్పెషలిస్ట్ వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ గౌతమి, సిడిపిఒ సిహెచ్.మల్లేశ్వరి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భారతి, ఎంపిటిసి కొమ్ము ప్రభుదాసు, పలువురు వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార ప్రాధాన్యతను వివరిస్తున్న సిడిపిఒ మల్లేశ్వరి

కొండపి : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు పి.సింగరావు తెలిపారు. మండలంలోని చోడవరం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్లూరు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ పి.అనుష మాట్లాడుతూ ప్రజల జీవన శైలి మార్పు, యోగా, ఎక్సర్‌సైజులు, తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ సందర్భంగా 468 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి స్వర్ణ నవీన్‌కుమార్, ఎంపిడిఒ రమణమూర్తి, స్పెషలిస్టు వైద్యులు నిఖిల్, కీర్తి, లీనా రిఫెల్, సూపర్ వైజర్లు ఎం.రవిబాబు, కె.లక్ష్మినారాయణ, వైద్య సిబ్బంది , సచివాలయం సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, పాల్గొన్నారు. **శింగరాయకొండ :** శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని పాఠశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ షేక్ జమీఉల్లా మాట్లాడుతూ జగనన్న ఆర్యోగ సురక్ష పథకం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, డాక్టర్ చైతన్యకష్ణ, డాక్టర్ ధీరజ్, ఆరోగ్య పర్యవేక్షకులు మసూద్‌అలీ, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి ..

26న స్పాట్ కౌన్సిలింగ్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎన్‌టిఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, బాపట్ల కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్, మడకశిరలో బిటెక్ (అగ్రికల్చరల్ ఇంజినీరింగ్) కోర్సులో ప్రవేశాలకు ఈ నెల26న స్పాట్ కౌన్సిలింగ్ గుంటూరు లాంలో నిర్వహిస్తున్నట్లు బాపట్ల ఎన్‌టిఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అసోసియేట్ డీన్ డిడి.స్మిత్ తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపిసి పాసై, ఎపి ఇఎపి సెట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొన్న విద్యార్థులు (మార్కులతో సంబంధం లేకుండా) కోర్సులో ప్రవేశానికి అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు కాలేజీ అసోసియేట్ డీన్ స్మిత్ 99896 25205 సెల్ నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు.

సాగునీరందక పట్టిపీడిస్తున్న కరువు

(మొదటిపేజీ తరువాయి)

అనేక ప్రాంతాల్లో ఇసుక అక్రమంగా తవ్వేయడంతో తీర ప్రాంత ఖనిజ సంపద తరలిపోతోందన్నారు. అదీకాక భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. స్కీమ్‌వర్కర్లకు, అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం ఖర్జూరాల్లో రబ్బరు వంటి పదార్థాలు దర్శనమిస్తున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. రాష్ట్రంలో కరువు నివారణ చర్యలు చేపట్టి.. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కషి చేయాలని కోరారు. నివారణకు చర్యలు చేపట్టని పక్షంలో సిపిఎం తరపున ఉద్యమ బాట పట్టాల్సి వస్తోందని హెచ్చరించారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

సిహెచ్ . గంగయ్య, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి

ఈ ఏడాది నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటితో వ్యవసాయం సాగు చేసే ప్రాంతాల్లో సాగునీరు లేక పంటలు వేసే పరిస్థితి లేకుండా పోయిందని గంగయ్య చెప్పారు. ప్రధానంగా జిల్లాలో అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో సాగర్, కష్ణా జలాలు అందక పంటలు వేయలేదన్నారు. వేసిన పంటలు కాపాడుకునే పరిస్థితి లేదన్నారు. బాపట్ల జిల్లాను కరువు పీడిత ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంటలు వేసి సాగునీరు అందక నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిదినాలను మరో వంద రోజులు పెంచే విధంగా స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.బాబూరావు పాల్గొన్నారు.

అశ్లీల ఫొటోలతో బ్లాక్‌మెయిల్

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగించి, ముద్దాయిని చాకచక్యంగా ఈ నెల 17న శింగరాయకొండ గ్రామ పరిధిలోని, కందుకూరు పోవు అడ్డ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకోవటంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, శింగరాయకొండ సిఐ రంగనాథ్, శింగరాయకొండ ఎస్‌ఐ శ్రీరామ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

మహారాజశ్రీ బాపట్ల సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.No:137
and
I.A.No:138of 2023.
In
O.S. No:47 of 2012

బిట్వీన్:
పోలుదాసు అమరజ్యోతి W/o. వరప్రసాద్,
వయస్సు 54 సం, గృహిణి, R/o. ప్లాట్ నెం.119,
విజయపురి కాలనీ, ఫేజ్II, వనస్థలిపురం,
రంగారెడ్డి జిల్లా, ...పిటిషనర్/వాది
మరియు
1) కోట శ్రీనివాస చక్రవర్తి,
S/o లేటు కోట వెంకటేశ్వర్లు R/o
నందిరాజుతోట (V), బాపట్ల (M), బాపట్ల జిల్లా.
2) కొమ్ము @ హుకుమత్ రావు దుర్గా రత్నావళి
W/o కొమ్ము విజయరాజు, R/o. నార్కెట్ పల్లి,
ఇండియన్ బ్యాంకు వెనుక, నార్కెట్‌పల్లి
మెయిన్ రోడ్డు, నల్గొండ జిల్లా .... ప్రతివాదులు.

పై నెంబర్ దావాలో ఆర్డరు 20 ,రూలు 18, మరియు ఆర్డర్ 26, రూలు 13 ప్రకారము పిటీషనరు మీ నుండి పరిహారం కోరుతూ I.A.No: 137 మరియు I.A.No:138 of 2023, In O.S. No:47 of 2012 నెంబరు పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. ది: 02-11-2023 న వాయిదా అయివున్నది. కావున సదరు దావాలో ప్రతి వాదులు ఆరోజు ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//
వాయిదా తేది : 02-11-2023. ఇట్లు
వాది తరఫు న్యాయవాది.
P. వరప్రసాదు,
అడ్వకేట్, హైదరాబాదు,
సెల్: 9652456104.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 46/2022

కరేటి నారాయణరెడ్డి ..వాది
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది
To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 20-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 20-10-2023 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 47/2022

కరేటి వెంకట రమణారెడ్డి చనిపోతే ఆయన వారసులు కరేటి లింగమ్మ మరియు ఇద్దరు..వాదులు
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది
To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 20-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 20-10-2023
ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

వివాహిత మృతదేహం వెలికితీత

తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోస్టుమార్టం

ప్రజాశక్తి-పంగులూరు

తమ కుమార్తెను అల్లుడే విషమిచ్చి చంపాడని ,మృతురాలు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలంలోని కళ్ళంవారిపాలెం గ్రామంలో ఒక వివాహిత మహిళ మృతదేహాన్ని మంగళవారం పోలీసులు తాసిల్దారు, డాక్టర్ల సమక్షంలో సమాధి నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు. మహిళ మృతి చెంది, సమాధి చేసి 42 రోజులు గడిచిన తర్వాత పోస్టుమార్టం నిమిత్తం సమాధి నుంచి బయటకు తీయటం ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకెళ్తే.. మండలంలోని కళ్ళం వారి పాలెం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు పాలపర్తి సాంబశివరావుకు, పలనాడు జిల్లా నకరికల్లు గ్రామానికి చెందిన మొగిలి ఏసుబాబు, సామ్రాజ్యం దంపతుల కుమార్తె నాగమణి(26)కి గత ఆగస్టు 28వ తేదీన నకరికల్లు గ్రామంలో పెళ్లయింది. పెళ్లి కుమార్తెకు, పెళ్లి కుమారుడికి ఇద్దరికీ ఇది రెండో పెళ్లి. పెళ్లి అయిన దగ్గర నుంచి మృతురాలు నగమణికి వాంతులు కావడంతో,

మృతురాలి తల్లిదండ్రులను విచారిస్తున్న అధికారులు (ఇన్‌సెట్‌లో మృతురాలు)

అక్కడ ఆర్ఎంపీలకు, తరువాత నరసరావుపేటలో, తరువాత గుంటూరు హాస్పిటల్‌లో చూస్తే నాగమణి ఎలుకల మందు తిన్నట్టు వైద్యులు చెప్పారు. తరువాత కాటూరి మెడికల్ హాస్పిటల్‌లో చేర్చారు. సెప్టెంబరునెల 5వ తేదీన ఆమె హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించడంతో, భర్త సాంబశివరావు స్వగ్రామం కల్లంవారిపాలెంకు మృతదేహాన్ని తీసుకువచ్చి సమాధి చేశారు. అయితే తమ కుమార్తెను అల్లుడు సాంబశివరావే ఎలుకలు మందు పెట్టి చంపాడని, తన కుమార్తె మతికి అల్లుడే కారణమని, మతురాలి తల్లిదండ్రులు ఏసుబాబు, సామ్రాజ్యంలు సెప్టెంబరు 20వ తేదీన నకరికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నకిరేకల్ పోలీసులు కేసును రేణింగవరం పోలీస్ స్టేషన్‌కు కేసును బదిలీ చేయడంతో, రేణింగవరం పోలీస్ స్టేషన్లో ఈనెల ఒకటో తేదీన ఎఫ్ఐఆర్ నమోదు అయింది. దీంతో రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు మతురాలు కు సంబంధించిన వివరాలు మొత్తం తీసుకుని, పంగులూరు తాసిల్దార్ పద్మావతి, పోరెన్సిక్ నిపుణులు ,రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాముల సురేష్, అద్దంకి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.వాహిలా చౌదరి, కళ్ళం వారి పాలెం విఆర్ఓ అంజయ్య, సంబంధిత అధికారులు, మతురాలు తల్లిదండ్రులు, బంధువులు సమక్షంలో మంగళవారం కల్లం వారి పాలెం హిందూ స్మశాన వాటిక దగ్గరకు చేరి, శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు.

భర్త చేతిలో భార్య హతం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

భర్త చేతిలో భార్య మృతి చెందిన సంఘటన మండలంలోని రోళ్లపెంట చెంచు గూడెంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం..రోళ్లపెంట చెంచు గూడెంలో ఒకటే చెంచు కుటుంబం నివాసం ఉంటుంది. అయితే ఆదివారం కుడుముల వెంకటేశం మద్యం సేవించి భార్య గాలెమ్మతో ఘర్షణకు దిగాడు. కట్టెతో దాడి చేశాడు. దీంతో గాలెమ్మ (33) అక్కడికక్కడే మృతి చెందింది. వెంకటేశం పరారయ్యాడు. మంగళవారం గాలెమ్మ తల్లికి విషయం తెలియడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతురాలికి ముగ్గురు పిల్లలు. ఎస్సై అంకమారావు మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై అంకమారావు

ఆటో ఢీ.. ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడిన ఘటన మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది నాగేశ్వరమ్మ తెలిపిన వివరాల ప్రకారం. వలపర్ల గ్రామానికి చెందిన మాకిరి దయాకర్, తన తమ్ముడు సుదర్శన్‌తో కలిసి మంచినీళ్ల తీసుకొని బైక్ పై ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో స్థానిక సినిమా హాల్ సెంటర్ లో వాటర్ క్యాన్ లోడుతో అతి వేగంగా వస్తున్న ఆటో వీరి బైక్ ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న దయాకర్, సుదర్శన్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న108 సిబ్బంది క్షతగాత్రులను చిలకలువారిపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దసరా కానుకగా... చీరలు పంపిణీ...

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక కందుల ఓబులరెడ్డి హాస్పటల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి దసరా కానుకగా 200 మంది పేదలకు చీరలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.22.9 లక్షల బయోస్టీమ్ లెన్స్ స్వాధీనం

ప్రజాశక్తి-మేదరమెట్ల

కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో అనుమతులు లేకుండా బయో ఉత్పత్తులు తయారుచేసి అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాలతో గుంటూరు రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కె ఈశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం విజిలెన్స్ దాడులు చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మేదరమెట్లలో బయోస్టీమ్ లెన్స్ తయారు చేస్తున్న ప్రదేశంలో తనిఖీ చేశారు. గంగోలు ధనుంజయ అనే వ్యక్తి బయో స్టీమ్ లెన్స్, ఆర్గానిక్ ఉత్పత్తులను పార్ములా ఆర్గాన్ అండ్ నేచురల్ అనే పేరుతో డోర్ నెంబర్ 9- 210 సర్వే నెంబర్ 580 చిరునామాతో బయో ఉత్పత్తులు తయారు చేస్తున్నట్టు అంగీకరించాడు. మొదట అనుమతుల గురించి అడిగారు. అవి లేవని రా మెటీరియల్ తెచ్చి బయోస్ టీం లెన్స్, ఆర్గాన్ ఉత్పత్తుల తయారు చేస్తున్నట్టు తెలిపాడు. తయారు చేసిన బయోస్ టీమ్స్ లెన్స్ రూ.22.90లక్షల విలువైన 1185లీటర్ల స్వాధీన పరుచుకున్నారు. 16ఎ కేసు నమోదు చేయవలసినదిగా స్థానిక వ్యవసాయ అధికారిని ఆదేశించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎన్ఫోర్స్మెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ కె రమణకుమార్, సెబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి ఎ శ్రీనివాసరావు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలనా దినోత్సవం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలనా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ పి ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. తద్వారా పేదరిక నిర్మూలను చేసుకోవాలని సూచించారు. పేదరికాన్ని నివారణ చేయుటకు మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ డి తిరుపతయ్య, రసాయన శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ జి పుష్పరాజు, హిస్టరీ అధ్యాపకులు పి రామ కోటయ్య, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కె శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు కెవిఎస్ శ్రీనివాస్, బోటనీ అధ్యాపకురాలు పి ఝాన్సీ, అతిథి అధ్యాపకులు డాక్టర్ విజయ నాయక్, కామర్స్ అధ్యాపకులు వి వెంకటేశ్వర్లురెడ్డి, కంప్యూటర్ సైన్స్ ఎస్ రాజా నాయక్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శాశ్విత ఈవోను నియమించాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు కృషి పట్టుదలతో పట్టణంలో శ్రీపాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానం గత నాలుగు సంవత్సరాల నుంచి అంచలంచలుగా అభివృద్ధికి నోచుకుంది. ఎమ్మెల్యే అన్నా ప్రభుత్వం వైపు నుంచి, కొంత నిధులు దాతల సహకారంతో కొంత నిధులు సేకరించి దేవస్థానాన్ని సుందరీకరంగా అభివృద్ధి చేస్తున్నారు. అదే క్రమంలో నాలుగు సంవత్సరాల నుంచి దేవస్థానానికి రెగ్యులర్ ఈవో లేరు. దేవస్థానానికి వచ్చే భక్తులు అసౌకర్యానికి గురవుతున్నట్లు భక్తులు భావిస్తున్నారు. గిద్దలూరు శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానమునకు రెగ్యులర్ ఈవోను నియమించాలని దేవస్థానం పవిత్రతను కాపాడాలని భక్తులు తమ మనోభావాలను వ్యక్తం చేశారు. దేవస్థానము వెనుక వైపున లైట్లు లేక చిమ్మ చీకట్లో భక్తులు తమ సెల్ ఫోన్ వెలుతురులో దేవస్థాన ప్రదక్షిణలు చేస్తున్నట్లు, లైట్లు వేయాలని అనేకమార్లు దేవస్థాన ఈఓ కు చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని భక్తులు వాపోతున్నారు. ప్రస్తుత దేవస్థానము ఈఓ మార్కాపురం డివిజన్ రెగ్యులర్ ఇన్స్పెక్టరుగా పనిచేస్తు, ఇక్కడ అదనపు బాధ్యతలతో దేవస్థానం ఇన్చార్జి ఈఓగా కొనసాగుతున్నారు. మరి గత కొన్ని సంవత్సరాలుగా లోపల నిర్మితమైన హుండీని బయటి వరండాకు మార్చటంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని భక్తులు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు హుండీకి గట్టి రక్షణ కల్పించి దేవుడి సొమ్ము కాపాడాలని భక్తులు కోరుకుంటున్నారు.

గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు

'చదవడం మాకిష్టం' కార్యక్రమం నిర్వహణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దసరా సెలవుల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పెద్దదోర్నాలలోని గ్రంథాలయంలో మంగళవారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కథలు చదివించడం, కథలు చెప్పించడం, డ్రాయింగ్ వేయించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పేదల కోసమే ఐక్యత విజయపథం పాదయాత్ర..

ప్రజాశక్తి-ముండ్లమూరు

పేదల సమస్యలను తెలుసుకోవడానికి రాష్ట్రంలో ఐక్యత విజయ పదం పాదయాత్ర చేపట్టినట్లు ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ విఆర్ఎస్‌కె విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ముండ్లమూరు మండలంలోని పులిపాడు, ఉల్లగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు గ్రామాలలో పాదయాత్ర కొనసాగింది. ముండ్లమూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి యాత్ర చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నేటికీ గ్రామాలలో

మాట్లాడుతున్న మాజీ కలెక్టర్ విజయ్‌కుమార్

వివిధ రూపాలలో వివక్షత కొనసాగుతుందని పోరాటం చేస్తే గాని సమస్యలు పరిష్కారం కావని భూమికోసం రాజంపల్లి గ్రామస్తులు 35 సంవత్సరాలు పోరాటం చేసి భూమి హక్కు సంపాదించుకున్నారన్నారు. ముందుగా ముండ్లమూరు లోని ఎస్టీ కాలనీని సందర్శించి అక్కడ ప్రజలనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి టి రత్నరాజు. సర్పంచి వరగాని బాలసుందర్రావు, దళిత నాయకులు గోపన పిలిప్ రాజు. దార్ల కోటేశ్వర రావు. దార్ల పోల్. తాళ్లూరు మండలం దళిత నాయకులు పాలె పోగు రాజు . పాలపోగు డక్లాస్. గొర్రె ముచ్చు సుబ్బారావు. రామకృష్ణ అంబటి వెంకటేశ్వర్ల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ హాకీ నేషనల్ టోర్నమెంట్‌కి మైనంపాడు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తన్నీరు రోహిత్ సౌత్ జోన్ హాకీ నేషనల్ టోర్నమెంట్‌కి ఎంపికయ్యారు. ఈనెల 17వ తేదీ నుంచి 24వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం చెన్నైలో మేయర్ రాధాకృష్ణ హాకీ స్టేడియంలో జరగబోయే ఒకటో సౌత్ జోన్ హాకీ టోర్నమెంట్లో పాల్గొంటున్నాడని పిఇటి తిరుమల శెట్టి రవికుమార్ (హాకీ రవి) తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు, గొడుగు మస్తాన్, పాఠశాల సిబ్బంది ఏడుకొండలు పాల్గొన్నారు ఎంపికైన క్రీడాకారుడిని జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ కె.వనజ హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్ష కార్యదర్శులు గొడుగు కాలేషా, యు.మారుతి, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య అభినందించారు.

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ పూజారి గాయత్రి దేవి గురించి ప్రజలకు వివరిస్తూ ఆయన మాటల్లో సకల వేద స్వరూపం గాయత్రి దేవి. అన్నీ మంత్రాలకు మూలశక్తి అని, తదితర విషయాలు భక్తులకు వివరించారు. అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

కాణిపాక దేవస్థానం పాలకమండలి ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని వరసిద్ధి వినాయక కాణిపాక దేవస్థానం పాలక మండలి సభ్యుల ఎంపిక మంగళవారం జరిగింది. పాలక మండలి సభ్యులుగా జోగి రామసుబ్బమ్మ మరోసారి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే మరో 15 మంది సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం లాంఛనంగా చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. పాలక మండలి చైర్మన్‌గా ఏ మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి

ప్రజాశక్తి - బాపట్ల

మతోన్మాద శక్తులను తరిమికొట్టే దిశగా సిపిఎం క్షేత్రస్థాయిలో పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి కోరారు. రెండు రోజులపాటు నిర్వహించిన సిపిఎం రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను తిట్టగొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. శిక్షణ తరగతులకు సిపిఎం నాయకులు ఎన్ బాబురావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, టి కృష్ణమోహన్, సిహెచ్ మజుందార్, శరత్, సుభాషిణి, వై భాస్కరయ్య, పి కొండయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రామినికి బియ్యం అందజేస్తున్న వాకర్స్ అసోసియేషన్

వృద్ధాశ్రమానికి బియ్యం పంపిణీ

ప్రజశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పి ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోటయ్య వృద్ధాశ్రమానికి మంగళవారం బియ్యం పంపిణీ చేశారు. అసోసియేషన్ సభ్యుడు మమిడాల శ్రీనివాసరావు కొడుకు సాయి మణి ప్రదీప్ పెండ్లి రోజు సందర్భంగా హైస్కూల్ గ్రౌండ్లో కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు అందజేశారు. సాయి మణి ప్రదీప్ ను వాకింగ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, డేగల తిరుపతిరావు, సుభాషిణి, చారుగుళ్ళ ప్రసాద్, చింతా రమేష్, చలపతి, దరియా సాహెబ్, నాగేశ్వరరావు, ఎంఎస్, బాలగంగాధరరావు, అప్పారావు, ఆశ్రమ నిర్వాహకులు శ్యామ్ పాల్గొన్నారు.

కషాయం తయారీ నేర్పిస్తున్న ఎంసిఎ గుర్రం శ్రీనివాసరావు

అజ్ఞాస్త్రంతో లద్దె పురుగు నివారణ

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని సిరిపూడి గ్రామంలో ప్రియదర్శిని విఒ పరిధిలో భవిత మహిళ పొదుపు గ్రూపు ఆధ్వర్యంలో అజ్ఞాస్త్రం తయారీని చేపట్టారు. ఎంసీఎ గుర్రం శ్రీనివాసరావు మాట్లాడుతూ అజ్ఞాస్త్రం తయారీకి 10లీటర్ల పశువుల మూత్రం, ఐదు కేజీల వేపాకు, ఒక కేజీ పచ్చిమిర్చి, 1/2 కేజీ వెల్లుల్లి, ఒక కేజీ జిల్లేడు ఆకు సేకరించి తయారు చేసుకోవచ్చని అన్నారు. ఈ కషాయాన్ని ఆరు నెలల పాటు నిల్వ ఉంచితే మరింత ఫలితాలు అందిస్తాయని పేర్కొన్నారు. ఎకరాకు మూడు లీటర్ల చొప్పున పైరుపై పిచ్చి కారి చేస్తే కాండం తొలిచు పురుగు, కాయ తోలుచు పురుగు, చిన్న పెద్ద లద్దె పురుగుతో సహా పూర్తిగా నివారణ జరుగుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఇలాంటి కషాయాలు తయారు చేసుకోవడం వలన వ్యవసాయంలో ఖర్చులు తగ్గటమే కాక ఆరోగ్యవంతమైన రసాయనాలు లేని పంట ఉత్పత్తులను పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో మారయ్య, సుజాత, ఇస్తేర్ రాణి పాల్గొన్నారు.

22న జెవివి సైన్సు సదస్సు

ప్రజాశక్తి - బాపట్ల

జెవివి వై భాస్కరరావు

ప్రజలలో సైంటిఫిక్ టెంపర్ పట్ల మరింత చైతన్య పరిచేందుకు ఈ నెల 22న స్థానిక ఎన్జీవో భవన్‌లోజరిగే సైన్సు సదస్సును జయప్రదం చేయాలని జెవివి జిల్లా అధ్యక్షులు వై భాస్కర రావు కోరారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగే జిల్లా స్థాయి సైన్స్ టెంపర్ సదస్సుకు జెవివి, అనుబంధ సంఘాల సభ్యులు హాజరు కావాలని కోరారు.

ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయాలి

రైతు సమన్వయకమిటి పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిశపాడు గ్రామంలో ఉన్న ఎర్రం చిన్న పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, తమ్మవరం2 ఎత్తిపోతల పథకాలను వెంటనే పూర్తిచేసి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. రైతు సమన్వయ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రను స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. పాదయాత్ర సభ్యులకు చిన్నపాటి హరిబాబు, రాయని వినోద్ బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామం నుండి బయలుదేరి ఎర్రం చిన్న పోలిరెడ్డి ఎత్తిపోతల పథక పథకాన్ని సందర్శించారు. అనంతరం కుర్రవానిపాలెం, రావినూతల గ్రామాల మీదుగా మధ్యాహ్నానికి పమిడిపాడు చేరుకున్నారు. అనంతరం ప్రసంగులపాడు పాడు మీదుగా బొల్లవరప్పాడు, దైవాలరావూరు చేరుకున్నారు. రాత్రికి దైవాలరావూరులో బస చేశారు. బుధవారం తక్కెళ్ళపాడు, తిమ్మనపాలెం గ్రామాల ద్వారా మేదరమెట్ల చేరుకుంటారు. మేదరమెట్లలో నాలుగు గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయని వినోద్ బాబు, కెవిపిఎస్ బాధ్యులు కంచర్ల సురేష్, చావా కోటేశ్వరరావు, ఎం పెద్దసుబ్బారావు, వై రవీంద్రబాబు, వైకుంఠంలతోపాటు బి దశరథ, రైతు సంఘాల సమన్వయ కమిటీ గౌరవ అధ్యక్షులు చెన్నుపాటి హరిబాబు, నాతాని హనుమంతరావు, జాగర్లమూడి జయకృష్ణ, కారుసాల గురిబాబు పాల్గొన్నారు.

పాదయాత్ర బృంధాన్ని స్వాగతిస్తున్న ఆశా కార్యకర్తలు

ఆరోగ్య సురక్ష ద్వారా ఉచిత వైద్యసేవలు

జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్‌బాబు

ప్రజాశక్తి - వేటపాలెం

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు పొంది ఆరోగ్యంగా ఉండాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని దేశాయిపేట ఎంపీపీ స్కూల్‌లో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి రూ.2వేల విలువైన మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఆరోగ్య సమస్యలు ఉంటే ఆరోగ్య శ్రీ ద్వారా ఉన్నత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రూతుమ్మ, వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసిఎస్ ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతు, కట్టా గంగయ్య, కట్టా జార్జ్ సామ్యేల్, అందే కృష్ణ, ఖాదర్, పృథ్వి చంద్రమోహన్, ఆవుల అశోక్, జిడుగు మస్తాన్, ప్రుధ్వి వెంకటేశ్వర్లు, హాలీ పాల్గొన్నారు.

చీరాల : ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన జగనన్న ఆరోగ్య సురక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. పట్టణంలోని పాపరాజుతోట పిహెచ్సి పరిధిలోని ఎఆర్ హై స్కూల్లో మంగళవారం సురక్ష వైద్యశిభిరం నిర్వహించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి, డిఈ ఐసయ్య, కౌన్సిలర్ మల్లెల లలిత రాజశేఖర్, షేక్ మహిమూద్, కంపా అరుణ్, యాతం మేరీబాబు, యాతం క్రాంతి, దామర్ల శివయ్య పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని దేవరపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం మంగళవారం నిర్వహించారు. 401మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో ఎంపిడిఓ వి ప్రద్యుమ్నకుమార్, ఎంఇఒ2 వెంకటరామయ్య పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక 4వ సచివాలయం పరిధిలో జరిగిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ ఏజర్ల ప్రసన్న సైమన్ ప్రారంభించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్‌బాబు, ఎంపిడిఓ రాజ్యలక్ష్మి, ఇఓఆర్‌డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలు ప్రజల ఆరోగ్య రక్షణ అని జడ్పిటిసి బొర్రా లక్ష్మి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బేతపూడి గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైద్యశిభిరంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చేందుకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిభిరంలో 700మందికి వైద్యసేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆలూరి పద్మ, రవితేజ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష వైద్య కిట్లు అందజేస్తున్న జెడ్‌పిటిసి లక్ష్మి శ్రీనివాసరావు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న ఎంపి మోపిదేవి వెంకటరణరావు

ప్రజాశక్తి - నగరం

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న ఏకైక సిఎం జగన్మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. మండలంలోని పెద్దపల్లి, గొల్లపాలెం గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మోపిదేవితో పాటు అవనిగడ్డ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. సాగునీరు అందించకపోతే రాజీనామా చేస్తానంటున్న పెద్దమనిషికి సాగునీటి కాలువలు ఎక్కడెక్కడ ఉన్నాయో కూడా తెలియవని అన్నారు. ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పిఎసిఎస్ చైర్మన్ బెల్లంకొండ పోలేరు, వెంకట్రామయ్య, సర్పంచ్ కేసన పున్నమ్మ వెంకట్రామయ్య, మండల ఉపాధ్యక్షులు కె లక్ష్మీ భ్రమరాంబవెంకటేశ్వరావు పాల్గొన్నారు.

వేటపాలెం : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ప్రకటించిన దానికంటే ఎక్కువ హామీలు నెరవేర్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. మండలంలోని పందిళ్ళపల్లిలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, బొడ్డు సుబ్బారావు, పల్లపోలు శ్రీనివాసరావు, లేళ్ల శ్రీధర్, సాంబశివరావు, రొండా భరత్, ఆవుల అశోక్, సాధు రాఘవ, పృధ్వీ చంద్ర మోహన్, శ్రీనివాసరెడ్డి, హనుమంతురెడ్డి, బల్నా నాయుడు, మలయ్య, సజ్జ చంద్రశేఖర్, అందే కృష్ణ, ఖాదర్, దంతం మంతు, కట్టా గంగయ్య, పి శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, నంగు ప్రభాకరరెడ్డి, నంగు రామి రెడ్డి, మదుల్లూరి సీత మహా లక్ష్మి, కొండపల్లి పుల్లయ్య, జమ్మి ప్రసాదరెడ్డి, కట్టా జార్జిసామ్యేల్, ఎపిఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - వేటపాలెం

మాజీ ఎంఎల్ఎ ఆమంచికి కరణం వర్గీల మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో గత మూడు రోజులుగా పందిళ్ళపల్లి గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం ఉత్కంఠగా సాగింది. పోలీసులు ముందు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పాత పందిళ్ళపల్లిలో మంగళవారం జరగాల్సి ఉంది. అయితే సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆ ప్రాంతంలో ఉన్న కరణం వెంకటేష్ వర్గీలకు చెందిన ఫ్లెక్సీలు, జనసేనకి చెందిన ఫ్లెక్సీలు చించి వేశారు. అప్రమత్తమైన పోలీసులు కార్యక్రమ షెడ్యూల్‌ని మార్చి రైల్వే స్టేషన్ బజారు నుండి ప్రారంభించారు. రాత్రి 8 గంటల వరకు ఎలాంటి వివాదాలు తలెత్తక పోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఓటర్ల జాబితా సమీక్షించుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే సమీక్షించుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ సీఈఒ మోహనరావు సూచించారు. వేమూరు ఎంపీడీఒ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 27నాటికి ఓటర్ల తుది జాబితా వెలబడుతుందని తెలిపారు. అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరుచుకునేందుకు నాయకులు హాజరు కావాలని కోరారు.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బీమా నగదు ఇస్తున్న సర్పంచి

స్థానిక ఒకటో సచివాలయం పరిధిలోని సుగ్గుణ బాబ్జి (33) అనే యువకుడు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి వైఎస్ఆర్ బీమా పథకం అమలులో ఉండటంతో మృతుని తల్లి సుగుణ లక్ష్మికి సర్పంచి ధారా రవికిరణ్మయి రూ.10వేల భీమాను మట్టి ఖర్చుల నిమిత్తం అందజేశారు. బీమా పథకం కింద అందాల్సిన మొత్తం త్వరలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, వాగోలు సురేష్, 6, 15 వార్డుల సభ్యులు అబ్దుల్ కరీం, పెరికల శ్యాంసుందర్ ఉన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-చీమకుర్తి

సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకుడు పూసపాటి వెంకటరావు డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలు పరిష్కరిఆంచాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు బోనస్ రూ.7,000 ఇవ్వాల న్నారు. పిఎఫ్,ఇఎస్ఐ సమస్యలు పరిష్కరించా లన్నారు. రిటైర్డుమెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో హమాలీల సంఘం నాయకులు హనుమాన్, నాగరాజు, వెంకటేశ్వర్లు, వీరయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు. **శింగరాయకొండ :** సివిల్ సప్లయ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయ కులు జి.శ్రీనివాసులు టంగుటూరు రాము డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ కార్మికుల సమస్యలు పరిష్కర్కించాలని కోరుత స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ప్రతి నెలా మొదటి వారంలో బిల్లులు ఇవ్వాలన్నారు. సిపిఎఫ్ నెంబర్లు ఇవ్వని వారికి వెంటనే ఇవ్వాలన్నారు. రిటైర్ అయినవారికి, చనిపోయిన వారికి పిఎఫ్, పెన్షను సెటిల్మెంట్ చేయాలన్నారు. ఇఎస్ఐని అమలు చేయించాలని, బోనస్‌ను రూ.7వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సిహెచ్.మురళీ, ఆర్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



చీకముర్తిలో ధర్నా నిర్వహిస్తున్న హమాలీలు

శింగరాయకొండలో ధర్నా నిర్వహిస్తునర్న హమాలీలు

భూ ఆక్రమణలతో బాలినేనికి సంబంధం లేదు

వైసిపి రాష్ట్ర నాయకుడు చుండూరి రవి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు, ఒంగోలు చుట్టుపక్కల ప్రాంతాల్లో జరుగుతున్న భూ అక్రమాలతో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డికి ఎలాంటి సంబంధమూ లేదని వైసిపి రాష్ట్ర నాయకుడు చుండూరి రవి తెలిపారు. వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒంగోలు చుట్టూ జరిగే భూ ఆక్రమణల్లో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాత్ర ఉందని విమర్శించారు. రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు కలిసి అప్పట్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయాలన్నీ తెలిసి బాలినేని శ్రీనివాసరెడ్డి సిట్‌సి దర్యాప్తుకు ఆదేశించారని వివరించారు. అన్ని అక్రమాలు త్వరలోనే బయట పడతాయని ఆయన తెలిపారు. అప్పుడు ఆక్రమణదాఉఉలు ఎవరో తేలుతుందన్నారు. విలేకర్ల సమా వేశంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పూసా హైడ్రోజన్‌తో రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి-కొండపి

బెట్ట పరిస్థితులను తట్టుకొనేందుకు మొక్కను అవసరమైన తేమను, పోషకాలను పూసా హైడ్రోజన్ అందజేస్తుందని జిల్లా వనరుల కేంద్రం ఎఒ ఎ.శైలజరాణి తెలిపారు. మండల పరిధిలోని అనకర్లపూడి రైతు భరోసా కేంద్రం పరిధిలోని వేముల శ్రీరాములు పొలంలో మంగళవారం మిర్చి సాగు చేశారు. ఈ సందర్భంగా డిఆర్‌సి, ఆత్మా ఫార్మర్ ఓరియెంటెడ్ పథకం 2023-24 లో భాగంగా పూసా హైడ్రోజన్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. రైతు పొలంలో ప్రయోగం చేశారు. ఈ సందర్భంగా శైలజారాణి మాట్లాడుతూ పూసా హైడ్రోజన్ పశువుల ఎరువుతో కలిపి పొలంలో వేయడం వల్ల వర్షం పడినప్పుడు నీటిని పీల్చుకొని తర్వాత మొక్కకు అవసరాన్ని బట్టి నీరు అందిస్తుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులలో ఇది బాగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎఒ వీరగంధం వెంటక శేషమ్మ, విఎఎ భరత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పొలంలో పూసా హైడ్రోజన్ చల్లుతున్నత రైతు

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోటపాటి నారాయణ తెలిపారు. శింగరాయకొండలోని దాచూరి రామిరెడ్డి అనసూయమ్మ, ప్రజా సంఘాల భవనంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.హరిబాబు చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించినట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో నవంబరు 10న, మండల స్థాయిలో నవంబరు 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న రాష్ట్ర స్థాయిలో 2024 జనవరి 27,28 తేదీలలో టాలెంట్ టెస్టు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. అన్ని పాఠశాలలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షుడు సునీల్ కుమార్‌రెడ్డి, ఎం.నరసింహారావు, సిఐటియు నాయకులు టంగుటూరి రాము, గుంటెనపల్లి శ్రీనివాసులు, టి.రామ్మూర్తి, అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తైక్వాండోలో శిక్షణ

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో మన ఊరి వికాసం వారి సౌజన్యంతో గత వేసవిలో విద్యార్థులకు తైక్వాండో శిక్షణ ఇచ్చారు. వేసవిలో శిక్షణ పొందిన విద్యార్థులు మరచి పోకుండా ఉండేందుకు మన ఊరి వికాసం వారి ఆధ్వర్యంలో మళ్లీ తైక్వాండో శిక్షణ ఇస్తున్నారు. వేసవిలో శిక్షణ పొందిన విద్యార్థులు మళ్లీ శిక్షణ పొందాలని అంతర్జాతీయ తైక్వాండో మాస్టర్ ఉన్నం మారుతీ ప్రసాదు తెలిపారు. సెలవులల్లోనే కాకుండా ప్రతి ఆదివారం శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ఆడపిల్లలకు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు.

రాయితీపై ఇవ్వరు.. అద్దెకు దొరకవు..

- వ్యవసాయ పరికరాల కోసం రైతుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పంటల సాగుకు అవసరమైన యంత్ర పరికరాల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వ్యసాయ పరికరాలు రాయితీపై అందజేసేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఆర్‌బికెల్లో అద్దెకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెబుతున్నా, అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. సొంతంగా కొనుగోలు చేద్దామంటే ధరలు అందనంత ఎత్తులో ఉన్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ యర్రగొండ పాలెం నియోజకవర్గంలోని త్రిపు రాంతకం, పుల్లలచెరువు మండలాల్లో కలిపి సాగర్ ఆయకట్టు కింద 20 వేల ఎకరాల్లో వరి సాగు చేయాల్సిఉంది. అయితే త్రిపురాంతకం మండలంలో 3500, పుల్లలచెరువు 1500 ఎకరాల్లో సాగు చేశారు. సేద్యపు పనులకు కూలీల కొరత కారణంగా 90 శాతం వరకూ యంత్ర పరికరాలనే వినియోగిస్తున్నారు. అక్కడక్కడ సంప్రదాయ పద్ధతిలో బద్ద లాగడానికి మాత్రం ఎద్దులను వినియోగిస్తున్నారు. దుక్కి దున్నడం మొదలు చదును చేయడం, పట్టి కొట్టడం, విత్తనాలు వేసి పంట కోసే వరకూ కూడా యంత్రాలనే వినియో గిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యంత్ర పరికరాల ధరలు అమాంతం పెరిగి పోవడంపై రైతులు ఆవేదన చెందుతున్నారు. సేద్యపు పరికరాలు, బోల్టులు, బేరింగులు, తదితరాల ధరలు బాగా పెరిగాయి. యంత్రాలు తయారు చేసేందుకు వెల్డింగ్‌కు వాడే ఆక్సిజన్ సిలెండర్ (10 లీటర్లు) గతంలో రూ. 5 వేలుంటే ఇపుడు రూ. 6 వేలకు పెరిగింది. అయినా దొరకడం లేదని కొరతతో మరింత ధరను డీలర్లు తీసుకుంటున్నారని తయారీదారులు చెబుతున్నారు. డీజిల్ ధరలు కూడా బారీగా పెరగడంతో యంత్ర పరికరాల రవాణా ఛార్జి కూడా తలకు మించిన భారంగా మారుతోంది. ఇనుము ధరల పెరుగుదల కూడా వీటిధరలపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. దీంతో యంత్ర పరికరాలను కొనుగోలుకు చాలా మంది దూరంగా ఉన్నారు. అద్దెకు తెచ్చుకునేందుకే మొగ్గు చూపుతున్నారు.

దరఖాస్తుల స్వీకరణతో సరి..

గత ప్రభుత్వంలో రైతులకు రాయితీపై యంత్ర పరికరాలను అందించేవారు. ట్రాక్టర్లు, రోటోవేటర్, కల్టివేటర్, గొర్రు, తదితర పరికరాల కొనుగోలుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 95 శాతం, ఇతరులకు 50 శాతం రాయితీ ఇచ్చేవారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులకు రాయితీపై పరికరాలు ఇస్తామని చెప్పడమే కానీ పూర్తిగా ఇవ్వలేదు. గత ఏడాది ప్రభుత్వం కస్టమ్ హైయరింగ్ కేంద్రాలు, రైతు సంఘాలను ఏర్పాటు చేసింది. వారికి రాయితీతో కొన్ని పరికరాలను అందజేసింది. వ్యక్తిగతంగా సామాన్య రైతులకు ఇవి అందడం లేదు. రైతు బందాలకు డ్రోన్లు ఇస్తామన్నారు. ఆర్భాటంగా దరఖాస్తులు తీసుకున్నారు. నెలలు గడిచినా వాటిని ఊసే లేదు.

ధరలు తగ్గిస్తే రైతులకు మేలు

మేడికొండ లక్ష్మణ, రైతు, పుల్లలచెరువు

వ్యవసాయం చేయడానికి యంత్ర పరికరాలు చాలా అవసరం. వీటి ధరలు అమాంతం పెరిగి పోవడంతో రైతులకు సేద్యం కష్టమవుతోంది. ఇనుము ధరలు పెరగడం కూడా యంత్రాల ధరల పెరుగుదలకు కారణమని చెప్పొచ్చు. ఇనుము ధర తగ్గిస్తే పరికరాల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వం ఇచ్చినట్లేరాయితీతో వ్యవసాయ పరికరాలను అందించాలి.

యంత్రాలు అందుబాటులో ఉంచుతున్నాం

నీరజ, ఏడీఏ, యర్రగొండపాలెం

కస్టమ్ హైయరింగ్ కేంద్రాలు, సంఘాలకు ఇచ్చిన యంత్ర పరికరాలు రైతులందరికీ అందుబాటులో ఉంచుతున్నాం. ప్రతి రైతు వీటిని వినియోగించుకోవచ్చు. అవసరమైన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాలను సంప్రదిస్తే సిబ్బంది అద్దె ప్రాతిపదికన యంత్రాలను ఇస్తారు.

మాట్లాడుతున్న తహశీల్దారు ఉష

కష్టపడి చదివితే మంచి భవిష్యత్

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఇంజనీరింగ్ విద్యార్థినులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని తహశీల్దారు సిహెచ్.ఉష తెలిపారు. మలినేని సుశీలమ్మ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఉష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంల్లోని ఇంజినీరింగ్ కళాశాలకు గ్రామీణ ప్రాంతం నుంచే ఎక్కువ మంది విద్యార్థినులు చదువు కొనేందుకు వస్తున్నట్లు తెలిపారు.ఆ విద్యార్థినులు కష్టపడి చదివితే తర్వాత మంచి ఉద్యోగాల్లో స్థిరపడవచ్చునని తెలిపారు. విద్యార్థినులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి తాము చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి ఉద్యోగం సాధిస్తే తమ తల్లిదండ్రుల కోరిక కూడా నెరవేర్చిన వారు అవుతారని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ, గోపాలకష్ణమూర్తి, డైరెక్టర్ జయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ దీప్తి ప్రసన్న , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాచకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూ కుంభకోణంలో నిందితులను వదిలిపెట్టం

- ఎంతటి వారైనా, ఏపార్టీకి చెందిన వారైనా చర్యలు తప్పవు
- ఎఎస్పి ఆధ్వర్యంలో మరో సిట్ ఏర్పాటు
- కేసును లోతుగా దర్యాప్తు చేస్తాం
- అన్ని ఆధారాలు పక్కాగా సేకరిస్తాం
- ఎస్పి మల్లిక గర్గ్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భూకుంభకోణం కేసులో నిందితులు ఎంతటి వారైనా, ఏ పార్టీకి చెందిన వారైనా వదిలిపెట్టేది లేదని ఎస్పి మల్లిక గర్గ్ స్పష్టం చేశారు. ఒంగోలు టుటౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ఒంగోలు తాలూకా పరిధిలో సిఐ భక్తవత్సల రెడ్డికి ఓ కేసు వచ్చినట్లు తెలిపారు. నకిలీ స్టాంపులు, బర్త్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లు స్టాంపులు స్వాధీనం చేసుకొని 6 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. 8 కేసులు నమోదు కాటంతో నకిలీ స్టాంపుల కుంభకోణంలో దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ఏర్పాటు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఒంగోలు నగరంలో జరిగిన భూ కుంభకోణంలో సిట్‌ను అప్‌గ్రేడ్ చేశామని, ఎఎస్పి(అడ్మిన్) ఆధ్వర్యంలో మరో సిట్‌ను వేశామని, ఇందులో ఒంగోలు డిఎస్పి, ఎస్‌బి, ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, కొందరు ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్లు ఉంటారన్నారు. ఈ కేసులో ప్రతి 14రోజులకు ప్రగతిని వివరిస్తుందన్నారు. ఈ కేసులో డాక్యుమెంటరీ విషయాలు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ పత్రలు, స్టాంపు పేపర్లు, వీలునామాలు ఉంటాయన్నారు. ఈ కేసును లోతుగా పరిశీలన చేయాల్సి ఉందన్నారు. కేసులో ఏం జరిగిందో పూర్తి స్థాయిలో తెలుసుకోవాలన్నారు. 130 సెట్ల డాక్యుమెంట్లు దొరికాయని, 130 భూములకు చెందినవి, అవి నిజమైనవా కావా అని నిర్ధారణ చేయాలన్నారు. నిందితులలో ఒకరైన పూర్ణచంద్రరావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారని, అందులో డాక్యుమెంట్లు కొన్ని నిజమై ఉంటాయన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చూడటం, తహశీల్దార్‌తో మాట్లాడటం వంటి చర్యలతో కేసును స్లో అండ్ స్టడీగా చేస్తున్నామన్నారు. ఈ కేసును దర్యాప్తు చేయటానికి 8 బృందాలను ఏర్పాటు చేశామని, గుంటూరు రేంజ్ నుంచి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లను ఐజి నియమించారన్నారు. గణేష్ నిమజ్జనం, ప్రస్తుతం దసరా ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఆయా కార్యక్రమాలలో ఉండటంతో కొంత నెమ్మదిగా కేసు నడుస్తుందన్నారు. గత వారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కలెక్టర్ దినేష్ కుమార్, తనతో ఈ కేసును సీరియస్‌గా తీసుకోవాలని, నిందితులు ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా, ఎలాంటి పదవిలో ఉన్నా వారిని ఉపేక్షించవద్దని సూచించారన్నారు. ఈ కేసులో పోలీసులు, రెవెన్యూ అధికారులపై ఎలాంటి ఒత్తిడి లేదని ఎస్పి స్పష్టం చేశారు. ఈ కేసు స్వభావాన్ని బట్టి కొంచెం నెమ్మదిగా వెళుతుందని, ఒక్క కేసు కాకుండా అనేక కేసులు ఇందులో ఇమిడి ఉన్నాయన్నారు. ఈ కేసును రాజకీయ కోణంలో చూడవద్దని, ఆవిధంగా చూస్తే పోలీసుల విచారణకు ఆటంకం కలుగుతుందన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగితే ఎస్పి కార్యాలయానికి రావచ్చని, ఒంగోలు డిఎస్పి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కేసులో నిందితులను గుర్తించటం జరిగిందని, ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. 130 డాక్యుమెంట్లు పరిశీలన చేస్తే 20 మంది నిందితులు ఉన్నట్లు గుర్తించామన్నారు. 8 మందిని అరెస్టు చేశామని, మిగిలిన నిందితులను అరెస్టు చేస్తామని ఛార్జ్‌షీట్ వేసి జైలుకి పంపుతామన్నారు. కేసులో ఆ వ్యక్తి పేరు ఉందని, ఈ వ్యక్తి పేరు ఉందని రూమర్లు సృష్టిస్తున్నారని, ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉందో గుర్తించి అరెస్టు చేసి కేసును ఛేదిస్తామన్నారు. భూ కుంభకోణంపై కలెక్టర్, స్టాంపు, రిజిస్ట్రేషన్ విభాగానికి సమాచారం ఇచ్చామని తెలిపారు. కలెక్టర్ దినేష్ కుమార్ ఓ సిట్‌ను నియమించారని, అందులో ఒక డిప్యూటీ తహశీల్దారు, రిజిస్ట్రేషన్, స్టాంపులకు సంబంధించిన అధికారి ఉంటారన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి గన్‌మెన్లను వెనక్కి పంపిన విషయాన్ని పాత్రికేయులు ప్రశ్నించగా, తన వద్ద పూర్తి సమాచారం లేదని ఎస్పి తెలిపారు. భూకుంభకోణంలో లబ్ధి పొందిన వారిని గుర్తించి వారిపై విచారణ జరుపుతున్నామని, తెర వెనుక ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. ప్రజల వద్ద ఉన్న ఆధారాలను పోలీసు అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఈ కేసులో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రమేయం ఉందని ఆరోపిస్తున్న టిడిపి నాయకులపై ఏమైనా చర్యలు తీసుకుంటారా అని పాత్రికేయులు ప్రశ్నించగా, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయటం సరికాదన్నారు. ఏమైనా ఆధారాలు ఉంటే పోలీసులకు అందజేయాలని ఎస్పి సూచించారు.

మాట్లాడుతున్న ఎస్పి మల్లిక గర్గ్

మాట్లాడుతున్న ఇఆర్ఒ నారధముని

27న ఓటరు ముసాయిదా జాబితా విడుదల

ప్రజాశక్తి- కొండపి

ఓటరు ముసాయిదా జాబితాను ఈ నెల 27న విడుదల చేయనున్నట్లు ఇఆర్ఒ నారధముని తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఆరు మండలాల అధికారులు, రాజకీయ నాయకులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారధముని మాట్లాడుతూ గ్రామాలలో బిఎల్ఒలు ఇంటింటి చేసిన సర్వే ప్రకారం ఓటరు జాబితాను ఈనెల 27న రాజకీయ పార్టీ నాయకులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో ఏమైన తప్పులు సవరణలు, తొలగింపులు, చేర్పులు ఉంటే డిసెంబర్ 26లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పూర్తి స్థాయిలో ఓటరు జాబితాను 2024 జనవరి 5న విడుదల అవుతుందన్నారు.

మండలాల వారీగా ఓటరు జాబితా ఇలా....

కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో బిఎల్ఒలు నిర్వహించిన ఇంటింటి సర్వే ప్రకారం మొత్తం 2,33,819 ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మర్రిపూడి మండలంలో స్త్రీలు 16,975, పురుషులు 16,265 కలిపి మొత్తం 33,240 మంది ఓటర్లు ఉన్నారు. పొన్నలూరు మండలంలో స్త్రీలు 16,467, పురుషులు 16,472, మొత్తం 32,939 మంది ఓటర్లు ఉన్నారు. జరుగుమల్లి మండలంలో స్త్రీలు 16,148, పురుషులు 16,599 కలిపి మొత్తం 32,749 మంది ఓటర్లు ఉన్నారు. కొండపి మండలంలో స్త్రీలు 16,914, పురుషులు 17,241 కలిపి మొత్తం 34156 మంది ఓటర్లు ఉన్నారు. టంగుటూరు మండలంలో స్త్రీలు 23,569, పురుషులు 25,021 కలిపి మొత్తం 48591 మంది ఓటర్లు ఉన్నారు. శింగరాయకొండ మండలంలో స్త్రీలు 25,508, పురుషులు 26, 636 మంది మొత్తం 52144 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

'చదవడం నాకిష్టం'

ప్రజాశక్తి-కొండపి

యోగాతో ఆరోగ్యంగా జీవించవచ్చునని గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు తెలిపారు. కొండపి గ్రంథాలయంలో చదవడం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా, కుర్చీలాట, పుస్తక పఠనం, కథలు చెప్పడం లాంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు. **టంగుటూరు:** తల్లిదండ్రులందరూ తమ పిల్లలను గ్రంథా లయాలకు అలవాటు చేయాలని స్థానిక గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు తెలిపారు. టంగుటూరు శాఖా గ్రంథాలయంలో చదవడం-నాకిష్టం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముందుగా పుస్తక పఠనం, వేమన పద్యాలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-కొండపి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మర్రిపూడి మండల టిడిపి అధ్యక్షుడు చేరెడ్డి నరసారెడ్డి తెలిపారు. మర్రిపూడి గ్రామంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ, బాబుతో మేము కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, మెయిన్ రోడ్డు, వడ్డీ పాలెంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసారెడ్డి మాట్లాడుతూ మర్రిపూడి మండలం టిడిపి హయాంలోనే అభివృద్ధి చెందినట్లు తెలిపారు. వైసిపి పాలనలో ఒరిగింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి తుళ్లూరు నరసింహారావు, రైతు అధికార ప్రతినిది రేగుల వీరనారాయణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చివరి దశకు చేరిన ...

'వెలిగొండ' మొదటి సొరంగం లైనింగ్ పనులు

ప్రాజెక్టు ఇఇ పురర్ధనరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

'పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి. ఈ ప్రాజెక్టు వినియోగంలోకి రావడంతోనే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం కానుంది. వెలిగొండ ప్రాజెక్టు పనులు ప్రారంభమైన రెండున్నర దశాబ్దాల కాలం తరువాత ప్రాజెక్టు ఓ కొలిక్కి రానుంది. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.పురర్ధరెడ్డిని 'ప్రజాశక్తి' కలవగా పలు విషయాలు వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. మొదటి సొరంగం పనుల్లో లైనింగ్ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. ఆ పనులు పూర్తయ్యే సరికి మరో నెల రోజులు పట్టే అవకాశం ఉందన్నారు. రెండవ సొరంగ మార్గం 565 మీటర్ల తవ్వకం జరగాల్సి ఉందన్నారు. రెండవ సొరంగం పూర్తయ్యే సరికి సమయం పడుతుందని చెప్పారు. మొదటి సొరంగం నుంచి ఐదు టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. కొల్లంవాగు వద్ద హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తయినట్లు తెలిపారు. సొరంగం నుంచి నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు సరఫరా చేసేందుకు అవసరమైన ఫీడర్ కెనాల్ కాలువ నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. ఇటీవల ఆ కాలువకు అవసరమైన మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. దీంతో పాటు తీగలేరు కాలువ పూర్తయిందని చెప్పారు. ఐదు టిఎంసిల నీటిని విడుదల చేస్తే ముంపు గ్రామాల్లోని సుంకేసుల, అక్కచెరువు తండా గ్రామాలు మునుగుతాయని చెప్పారు. ఆ రెండు గ్రామాల ప్రజలకు పునరావాస కాలనీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. సుంకేసులకు గోగులదిన్నె, తోకపల్లి వద్ద, అక్కచెరువు తండాకు కోమటికుంట వద్ద పునరావాస కాలనీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పునరావాస కాలనీలకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ. 26 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

పూర్తయిన ఫీడర్ కెనాల్

రూ.40లక్షల మిగులు బడ్జెట్‌కు ఆమోదం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి రూ.40,24,700 మిగుల బడ్జెట్ సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా 2024-25 ఏడాదికి రూ.30,57,96,900 ఆదాయం, వ్యయం రు.30,17, 72,200, మిగులు రూ.40,24,700గా ఆమోదించారు. ఆమోదం కోసం ఈ బడ్జెట్‌ను జిల్లా పరిషత్‌కు పంపనున్నట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం క్రింద జగనన్న గృహాల వద్ద 78 ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.4,68,000 ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సీతారామయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా దర్శనం

టంగుటూరు : దసరా నవరాత్రులను పురస్కరించుకొని మండల పరిధిలని వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులలో భాగంగా వల్లూరమ్మ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఒంగోలు, టంగుటూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ బద్దెపురి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ కాలే శ్రీనివాసులు, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారు : గొట్టిపాటి

ప్రజాశక్తి - సంతమాగులూరు

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం 10వ రోజు గురిజేపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి చవిటిపాలెం, తంగేడుమల్లి గ్రామాల మీదుగా మిన్నేకల్లు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. 8కిలోమీటర్ల వరకు సైకిల్ యాత్ర చేశారు. మహిళలు పెద్ద ఎత్తున సైకిల్ యాత్రకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేశారు. మిన్నేకల్లు గ్రామ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టి జగన్‌రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నాడని ఆరోపించారు. వ్యవస్థలను ప్రభావితం చేసి దొంగ కేసులు పెట్టడం, అర్ధరాత్రి అరెస్టు చేయడం తప్ప నైపుణ్యాభివృద్ధి పథకం కేసుకు సంబంధించి నగదు బదిలీ అయినట్లు

సైకిల్ యాత్రలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవి

ఇప్పటివరకు నిరూపించగలరాని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి 32కేసులలో ముద్దాయిగా రూ.48వేల కోట్లు ఈడి అటాచ్మెంట్ చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రజల సంపదను దోచుకున్న వ్యక్తి తనలాగే అందరిమీద కేసులు ఉండాలని కోరుకోవడం సైకో లక్షణాలకు నిదర్శనం అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు తెచ్చి చంద్రబాబు యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. టిడిపి హయాంలో నైపుణ్యాభివృద్ధిలో దేశంలో మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. దాదాపు 2.70లక్షల మంది యువత శిక్షణ పొంది 60వేలకుపైగా యువత ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఆ ఫలితాలను జగన్ రెడ్డి ప్రచారం చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులో లేని అవినీతిని సృష్టించి మరి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంలో యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పన తిరోగమనం దిశగా తీసుకెళ్లారని అన్నారు. వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తేలప్రోలు రమేష్, ధూపాటి ఏసోబు, పెరుమాళ్ళ వీరయ్య, గంజి శ్రీను, మర్లపాటి రాజశేఖరరావు, మాలెంపాటి శ్రీను, దూళిపాళ్ల మురళీకృష్ణ, వాసురెడ్డి, కొనికి శ్రీను, నాగబోతు సుజాత, హరిబాబు పాల్గొన్నారు.

విద్యుత్‌పై కరపత్రాలు పంచుతున్న సిపిఐ కార్యకర్తలు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి : సిపిఐ

ప్రజాశక్తి - సంతమాగులూరు

విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు కూడలిలో కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 200యూనిట్ల వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ మాటతప్పారని అన్నారు. వైసిపి ప్రభుత్వం రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రైతుల ఉచిత విద్యుత్తుకు ఎసరు పెడుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోతపెడుతున్నారని అన్నారు. విద్యుత్ సంస్కరణలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అద్దంకి నాగేశ్వరరావు, ఖాదర్ బాషా, చీదర్ల కొండయ్య, మేకల రమణయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని తనుబుద్ధివారిపాలెం గ్రామంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ పోస్టుకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ కృష్ణ కుమారి కోరారు. వివిధ కారణాలతో ఖాళీ అయిన వాలంటీర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరకాస్తులు తీసుకుంటున్నట్లుఊ తెలిపారు. ఆన్ లైన్‌లో ఈ నెల 18నుండి 21లోపు అర్హతలు ఉన్న అభ్యర్థులు తమ దరకాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల అర్హతలను పరిశీలిస్తారని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను 24నుండి 25వరకు పరిశీలిస్తారని, 26నుండి 27వరకు ఇంటర్వూలు జరుపుతామని తెలిపారు. ఎంపికైన వారికి 30న సమాచారం ఇస్తారని తెలిపారు. 31న విధుల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు. అవకాశాన్ని ఆయా గ్రామాల్లో అర్హతలు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టిడిపి ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం

ప్రజాశక్తి - చీరాల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని టిడిపి నేతలు అన్నారు. అరెస్టుకు నిరసనగా కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అరెస్టు విషయంలో వైసీపీ తీరును వివరిస్తూ టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని 4వార్డులో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నిమ్మల పిచ్చయ్య, బొగ్గుల పార్థసారథి, నాసిక వీరభద్రయ్య, గుత్తి వీరప్రసాదరావు, చింత రామకృష్ణారావు, మానికల శ్రీనివాసరావు, బుద్ధి నాగబసవచారి, గుత్తి వెంకట సుబ్బారావు, గుత్తి వెంకట శివయ్య, యర్ర శివనాగమల్లేశ్వరి, గుత్తి కోటేశ్వరరావు, షేక్ లాల్ అహ్మద్, కొంపల్లి వెంకట రమణయ్య, బండారు శివప్రసాదరావు, సయ్యద్ మౌలాలి, గుత్తి వెంకటేశ్వర్లు, బండారు మల్లికార్జున, గుత్తి వెంకట నాగలక్ష్మి, పిచ్చుక పుత్రులోకసుందరి, బుద్ధి దుర్గా మల్లేశ్వరి, బుర్ర కవిత, దేవన విజయలక్ష్మి పాల్గొన్నారు.

నగరం : మండలంలోని పెద్దవరంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు మంగళవారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ వీరయ్య మాట్లాడుతూ చంద్రబాబు పేదల కోసం

చంద్రబాబు అరెస్టుపై కరపత్రాలు పంచుతున్న టిడిపి కార్యకర్తలు

భవిష్యత్ గ్యారెంటీ అన్నారు. 18నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు రూ.1500అందించే విధంగా ప్రణాళిక చేశారని అన్నారు. ప్రతి కుటుంబంలో పొలం ఉన్న రైతులకు సంవత్సరానికి రూ.20వేల చొప్పున అందిస్తారని అన్నారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారని అన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. వైసిపి అరాచక పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. టిడిపి నాయకులు ఎర్రగళ్ల ధర్మతేజ, టిడిపి అధ్యక్షుడు చింతల సుబ్బారావు, పెద్దవరం సర్పంచ్ కోట హరేరామ్, పిన్నిబోయిన చింతారావు యాదవ్, నాగార్జున, అబ్దుల్ మున్నాఫ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కు అందజేస్తున్న కృష్ణచైతన్య

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అద్దంకి

గుండెపోటుతో మృతి చెందే సమయంలో కూడా బస్సులోని పిల్లల ప్రాణాలు కాపాడిన చైతన్య పాఠశాల బస్సు డ్రైవర్ గుర్రాల ఏడుకొండలు కుటుంబానికి తమ వంతు సహాయంగా చైతన్య పాఠశాల యాజమాన్యం రూ.3.52లక్షల విలువైన చెక్కును వైసిపి ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య చేతుల మీదగా మృతుని భార్యకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ బస్సు నడుపుతూ గుండెపోటు రావడంతో విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మార్జిన్ లో బస్సు నిలిపి పిల్లల ప్రాణాలు కాపాడారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీంద్రబాబు, ఎజిఎం అంజయ్య, ఆర్‌ఐ అనిల్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ అంజుమ్, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీహరి, వైసిపి నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి- పంగులూరు

మండలంలోని వివిధ కుటుంబాలను ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పరామర్శించాడు. కొండమూరు గ్రామానికి చెందిన సంపెంగల చంద్రయ్య ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తూ నాన్ ఎక్స్ప్రెస్ రహదారిపై కొంగపాడు డొంక వద్ద కారు ఢీకొన్న సంఘటనలో సోమవారం మృతి చెందాడు. అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఉన్న భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆరికట్ల చెన్నారిపాలెం గ్రామానికి చెందిన పంగులూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం రవి చిన్నాన్న ఉన్నం మాణిక్యాలరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను గొట్టిపాటి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మాగులూరు రమేష్ తల్లి ఇటీవల మరణించగా ఆమె నిర్యాణంకు హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. గొట్టిపాటి వెంట రావూరి రమేష్, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, మాజీ సర్పంచి చింతల సహదేవుడు ఉన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

జగనన్న కాలనీ నిర్మాణాలపై పూర్తి చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్ సూచించారు. స్థానిక ఎంపీడీఒ కార్యాలయంలో భట్టిప్రోలు, కొల్లూరు, చుండూరు, అమర్తలూరు మండలాల గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, అధికారులు, పిఆర్, ఆర్డబ్ల్యుఎస్, రెవెన్యూ, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా అధికారులతో గృహనిర్మాణాలపై సమీక్షించారు. కాలనీల్లో రహదారులు, మౌలిక వసతుల ఏర్పాట్లు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాల్లో జగనన్న కాలనీ లే అవుట్లు మెరకల తక్కువగా ఉన్నాయని అన్నారు. రహదారులు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. స్థలం పొందిన ప్రతి లబ్ధిదారుడు ఇళ్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. బ్యాంకు నుండి అందించే రూ.35వేల రుణాన్ని ఐకెపి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రుణ మంజూరులో సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ, డిఇ, తాసిల్దార్లు ధూళిపూడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కరణం బలరాం

నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి - చీరాల

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంఎల్ఎ కరణం బలరామ కృష్ణమూర్తి అధికారులకు సూచించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్కూల్ వెనుక పార్క్ పనులను ఆయన మంగళ వారం పరిశీలించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, కలవకూరి యానాదిరావు, గోలి గంగాధర్, డిఈ ఐసయ్య, ఎఈ కట్టా రవి పాల్గొన్నారు.

విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

ప్రజాశక్తి - అద్దంకి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలంటూ మరో గ్రంథాలయ ఉద్యమ యాత్రను ప్రముఖ కథారచయిత మంచికంటి వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. గతంలో గ్రంథాలయ ఉద్యమం కొరకు మోటర్ సైకిల్ యాత్ర చేసి రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలను దర్శించారు. వాటి స్థితిగతులపై అధ్యయనం చేశారు. ఇప్పుడు చిన్నారులతో మరో గ్రంథాలయ ఉద్యమ యాత్ర సంకల్పించారు. ఈ యాత్ర ఒంగోలు నుండి విజయవాడ వరకు పాదయాత్ర రూపంలో గ్రంథాలయ ఉద్యమం చేపట్ట నున్నారు. ఈ నెల15న ఒంగోలు నుండి ప్రారంభమైన పాదయాత్ర మద్దిపాడు చేరింది. మద్దిపాడులో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రంథాలయానికి చేరుకున్నారు. ప్రతి ఇంటిలో పుస్తకాలు ఉండాలని, విద్యార్థులు తరచూగా గ్రంథాలయానికి వెళ్ళి జ్ఞానసము పార్జన చేయాలని కోరారు. సెల్ ఫోన్ వదలి పుస్తకాలు చదువుకోవాలని సూచించారు. పుస్తకం ఒక మంచి మిత్రుడని ప్రకార్డులు, నినాదాల ద్వారా ఉద్యమ ఆశయాలను తెలిపారు. గ్రంథాలయ ఉద్యమ పాదయాత్రికుడు మంచికంటి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరామచంద్రమూర్తి, గాడేపల్లి దివాకరదత్తు, సిహెచ్ సుగుణరావు, డివిఎం సత్యనారాయణ, నిమ్మరాజు నాగేశ్వరరావు, ఊటుకూరి కృష్ణ సుభాన్, కె అనిలకుమార సూరి, డా.యు దేవపాలన, మస్తాన్ త్రిమూర్తులు, అద్దంకి లెవీ ప్రసాదు, పిసిహెచ్ కోటయ్య, చిన్నిమురళీకృష్ణ, చప్పిడి వీరయ్య, కెవి పోలిరెడ్డి, జె ప్రతాప్, ఒరుగంటి శ్రీనివాసురావు, షేక్ మస్తాన్, కాట్రగడ రవీంద్రబాబు, మహమ్మద్ రఫీ, కాటూరి నరసయ్య, పొడపాటి కృష్ణ, అంజాద్ భాష, బత్తుల అంజయ్య పాల్గొన్నారు.

బాపట్ల వైసిపి టికెట్ ఆశిస్తున్నా..

గాదె మధుసూదన్‌రెడ్డి..

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల వైసిపి టికెట్ ఆశిస్తున్నానని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి బాపట్ల గాదె వెంకటరెడ్డి తనయుడు మధుసూదనరెడ్డి అన్నారు. మంగళవారం బాపట్ల పటేల్ నగర్‌లో ఆయన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడారు. వైసిపి గెలుపు కోసం అహర్నిశలూ కృషి చేస్తానన్నారు. బాపట్ల నియోజకవర్గంలో తమను, తమ తండ్రి గాద వెంకటరెడ్డిని అభిమానించే వేలాదిమంది కార్యకర్తలు ఉన్నారన్నారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని పిట్టలవానిపాలెం మండలంలో ఈ నెల 12న జరిగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్మారక రాష్ట్రస్థాయి స్పీడ్ సైకిల్ పోటీలను విజయవంతం చేయాలని మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైకిల్ పోటీల కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో అల్లం గోపి, జిట్టా శ్రీనివాసరావు, గిరిజారాణి మద్దాల డేవిడ్, డేగల రవిరెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్‌లో

'శ్రీసాధన' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం విడుదల చేసిన డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాల్లో మార్కాపురంలోని శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 95 శాతం సగటు ఉత్తీర్ణతను సాధించారు. ఈ విషయాన్ని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మంగళవారం వెల్లడించారు. బిఎస్‌సి బిజడ్‌సి విభాగంలో పల్లెపోగు పెద్ద కాశమ్మ 900 మార్కులకు 798, బిఎస్‌సి ఎంపిసిఎస్‌లో పాటిబండ్ల ఋషికేష్ హర్షవర్ధన్ 850 మార్కులకు 746, బిఎస్‌సి ఎంఎస్‌సిలో దేవండ్ల ఉదయదివ్య 731 మార్కులు సాధించారన్నారు. బికాం కంప్యూటర్స్‌లో చక్కా లక్ష్మి గౌరి తనూజ 686 మార్కులు, బికాం జనరల్‌లో షేక్ దిల్షాద్ 635 మార్కులు సాధించారు. గణితంలో 2, కెమిస్ట్రీలో 2, స్టాటిస్టిక్స్‌లో ఒక్కరు చొప్పున అన్ని సబ్జెక్టుల్లోనూ 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ మేరకు ఉత్తమ ఫలితాలు సాధించిన వారందరినీ ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి.రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వికారెడ్ ప్రసాద్, ఎంవి క్రిష్ణారెడ్డి, డాక్టర్ వెన్నా క్రిష్ణారెడ్డి, జిఎల్ రమేష్‌బాబుతో పాటు వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, ప్లేస్‌మెంట్ సెల్, సాక్ అకడమిక్ కో ఆర్డినేటర్లు కె.పవన్‌కుమార్, డాక్టర్ ఎం.శేషుకుమార్, డాక్టర్ పి.రామకృష్ణ ప్రసాద్ తదితరులు అభినందించారు.

గవర్నర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తన కుటుంబంతో కలిసి చీరాలలోని ఓడరేవు అతిథిగృహంలో బస చేశారు. రాజభవన్‌కు మంగళవారం తిరిగి వెళుతున్న సందర్భంగా గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ శాలువా కప్పి.. ఘనంగా సత్కరించారు.

గవర్నర్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ ఎస్‌పి

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్‌వలీకి సన్మానం

ప్రజాశక్తి-గిద్దలూరు

ఈ నెల 15న భీమవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలలో స్టేట్ బాడీకి వైస్ ప్రెసిడెంట్‌గా గిద్దలూరు నగర పంచాయతీ సీనియర్ అసిస్టెంట్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ టపా ఖాదర్‌వలీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నగర పంచాయతీ ఉద్యోగులు సన్మానం చేసి.. అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ విష్ణు వర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆశిష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, వెంకటయ్య, అకౌంట్స్ ఆఫీసర్ రామకోటేశ్వరమ్మ, నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కౌశల్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి: డిఇఒ

ప్రజాశక్తి-బాపట్ల

భారతీయ విజ్ఞాన మండలి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్త ఆధ్వర్యంలో కౌశల్-2023 పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైందని బాపట్ల జిల్లా విద్యా శాఖాధికారి పి.వి.జె రామారావు మంగళవారం తెలిపారు. కౌశల్-2023 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌశల్ సైన్స్ క్విజ్ పోటీ 8,9,10 తరగతుల విద్యార్థులతో క్విజ్ టీమ్ ఏర్పడాలని, ఇది కేవలం ప్రభుత్వరంగ పాఠశాల విద్యార్థులకు మాత్రమేనని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ, యాజమాన్య పాఠశాలలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ పరీక్ష రాసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 8, 9, 10 తరగతుల గణితము, సైన్స్ విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయుల కృషి అంశంపై మెటీరియల్‌ను నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ప్రథమ బహుమతి రూ.7500, ద్వితీయ బహుమతి రూ.6వేలు, తతీయ బహుమతిగా రూ.4500 ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.12వేలు, తతీయ బహుమతి రూ.9వేలు, అందిస్తున్నారన్నారు. రాష్ట్ర స్థాయిలో కన్సలేషన్ బహుమతులు రూ.6వేలు చొప్పున నగదు బహుమతి బహుకరిస్తారని తెలిపారు. పాఠశాల కో-ఆర్డినేటర్లు నవంబర్ 5 లోపుగా విద్యార్థుల పేర్లను డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.బీవీఎం ఏ పి డాట్ ఓ ఆర్ జీ లో నమోదు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెంబరు 8121445688 సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో భానుచంద్రమూర్తి, కౌశల్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ప్రమాణాలతో ఎఫ్‌ఎల్‌సి

- ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్ - పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఎఫ్.ఎల్.సి. నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. వచ్చే నెల 10 వ తేదీ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎఫ్.ఎల్.సి. నిర్వహణ పూర్తి చేసిన వాటిని భద్రపరుస్తున్న తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి.) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో పాల్గొనేందుకు బెంగళూరు నుంచి భెల్ సంస్థ తరఫున 16 ఎ మంది సాంకేతిక నిపుణులు వచ్చినట్లు తెలిపారు. ఈవిఎంలలో ఏమైనా మెకానికల్, ఎలక్ట్రానిక్, ఇతర లాజికల్ సమస్యలు ఉంటే గుర్తించే పనిలో వీరు నిమగ్నమైనట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వివిధ పార్టీలకు సంబంధించిన గుర్తులను ఈవిఎంలలో లోడ్ చేసి, అవి పనిచేస్తున్న తీరును, కచ్చితత్వాన్ని నిపుణులు పరీక్షిస్తున్నారన్నారు. ఎలాంటి లోపాలు లేని ఈవిఎంలను ర్యాండమైజేషన్ కోసం పక్కనే ఉన్న మరో గోదాములో భద్రపరుస్తున్నామని, పటిష్ట భద్రత మధ్య ఈ మొత్తం ప్రక్రియను సిసి టివిల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంలు ఏవైనా తిరస్కరణకు గురైతే ఆ వివరాలను వెంటనే ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ విధులలో పాల్గొనే సిబ్బందికి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేశామని, వీరిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే ఈ ప్రాంగణంలోకి అనుమతిస్తున్నామన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎస్.ఎల్.సి. ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక నిపుణులు, సిబ్బందికి అవసరమైన భోజనం ఇతర సదుపాయాలను ఈ ప్రాంగణంలోనే కల్పించామన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఆర్. శ్రీలత, ఏఎస్‌పి అశోక్ బాబు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, టిడిపి ప్రతినిధి స్వరూప్. కాంగ్రెస్ ప్రతినిధి ఎస్‌కె రసూల్, బిజెపి ప్రతినిధులు బి. రాజశేఖర్, గుర్రం సత్యం పాల్గొన్నారు.

ఎఫ్‌ఎల్‌సి ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

జిపిఎస్ రద్దు కోరుతూ

నిరసన దీక్షను జయప్రదం చేయండి

యుటిఎఫ్ బాపట్ల జిల్లాశాఖ తీర్మానం

ప్రజాశక్తి-బాపట్ల

జిపిఎస్ రద్దు కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన దీక్ష జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.వినయ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం యుటిఎఫ్ బాపట్ల జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జె.వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 18న యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జిపిఎస్ రద్దుకు నిరసనగా నిరాహార దీక్షలు చేపడుతున్నారని, దానికి కొనసాగింపుగా బాపట్ల జిల్లా కేంద్రంలో 19న, డివిజన్ కేంద్రాల్లో 20న నిరాహార దీక్షల కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలని కోరారు. జిపిఎస్ రద్దు కొరకు ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు లను ఆవిష్కరించారు. జిల్లాలో ఉపాధ్యాయులు పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా గోల్డ్ కాయిన్ ఆవిష్కరించారు. నెలలు తరబడి పెండింగులో ఉన్న పీఎఫ్ , ఏపీజీఎల్ఐ లోన్లు సరెండర్ లీవులు, రిటైర్మెంట్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్, డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి బిక్షాలబాబు, జిల్లా కోశాధికారి ఎం. వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పోస్టుకార్డు క్యాంపెయిన్‌లో యుటిఎఫ్ నేతలు

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- సుస్థిరాభివృద్ధిలో లక్ష్యాలు చేరుకోవాలి - కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సుస్థిరాభివృద్ధిలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై జిల్లాస్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ప్రజలు సుఖ్కంగా జీవించడానికి అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకునేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ముఖ్యంగా ప్రతి పంచాయతీలో జల వనరులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాలబాలికలలో అక్షరాస్యత పెరగాలని ఆయన ఆదేశించారు. విద్యా బోధనలో తప్పనిసరిగా ప్రమాణాలు పాటించాలన్నారు. 19 ప్రభుత్వ శాఖలకు 667 లక్ష్యాల ప్రమాణాలు నిర్దేశించినట్లు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు సుస్థిరాభివృద్ధి వైపు బాపట్ల జిల్లా అడుగులు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బాలికలలో రక్తహీనత, పోషణలోపం ఉండరాదని హెచ్చరించారు. లక్ష్యాల సాధన కొరకు 25 మండలాలకు లైజనింగ్ అధికారులు, నోడల్ అధికారులను నియమించామన్నారు. సత్ఫలితాలకోసం క్షేత్రస్థాయిలో ప్రతి పంచాయతీకి ఫెసిలిటేటర్లను ఇప్పటికే నియమించామన్నారు. సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేకంగా నియమించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పంచాయతీకి ఏ, బి, సి, డి కేటగిరీలను నిర్దేశించాలన్నారు. ఆయా శాఖల వారీగా, మండలాల వారీగా అధికారులు పర్యవేక్షించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అధ్యయనం చేసిన తదుపరి నిబంధనల మేరకు పనిచేయాలన్నారు. అవగాహన లేకుండా అధికారులు పొరపాట్లు చేయవద్దని ఆయన పలు సూచనలు చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతిని పంచాయతీల వారీగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలని ఆయన తెలిపారు. సమావేశంలో గుంటూరు జెడ్పి సీఈవో మోహన్ రావు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా